మరిన్ని ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేస్తాం



ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ

ఆల్విన్‌కాలనీ: వివేకానందగర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీలో సీనియర్ సిటిజన్ పార్కులో 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను, పిల్లల జిమ్ పరికరాలను బుధవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ, స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఓపెన్ జిమ్‌తో వాకర్స్, పిల్లలు, పెద్దలు, వృద్ధులు జిమ్ చేసుకోవటానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అదే విధంగా పిల్లలకు ఆట స్థలాన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మరిన్ని కాలనీల్లో ఓపెన్‌జిమ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు విధిగా వ్యాయామం చేయటం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, వివేకానందనగర్ డివిజన్ బీఆర్‌యస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, నాయినేని చంద్రకాంతరావు, రాంచందర్, కార్తీక్‌రావు, హిమగిరిరావు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

శివరాత్రికి ముస్తాబైన బీరంగూడ

7 నుంచి 11 వరకు ఉత్సవాలు ● భక్తుల కోసం ప్రతి పది నిమిషాలకు ఒక బస్సు




పటాన్‌చెరు టౌన్: మహాశివరాత్రి ఉత్సవాలకు బీరంగూడ మల్లికార్జునాలయం ముస్తాబైంది. ఈ దేవాలయాన్ని ఇక్కడి ప్రజలు కాశీగా కొలుస్తుంటారు. కొండల నడుమ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ ఆలయం నెలకొని ఉండటంతో భక్తులు పెద్దఎత్తున తరలివస్తారు.ఐదు రోజుల పాటు స్వామివారి ఉత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవాలకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. శివరాత్రి సందర్భంగా ఆలయం విద్యుత్ దీపాల లంకరణతో కనువిందు చేస్తోంది. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేశారు. శివుడికి ఇష్టమైన మహా శివరాత్రి రోజున భక్తులు వేల సంఖ్యలో ఉపవాస దీక్షలతో ఇక్కడికి తరలివస్తారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ రవీందర్‌రెడ్డి, అమీన్‌పూర్ సీఐ నాగరాజు పర్యవేక్షణలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

5 రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు

మార్చి 7వ తేదీ గురువారం నుండి ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయని ఆలయ అర్చకులు ప్రహ్లాద తెలిపారు. 11 తేదీ సోమవారంతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ప్రతిరోజు స్వామి వారికి విశేష పూజలు జరుగుతాయని ఆలయ సిబ్బంది తెలిపారు.

ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు



ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారంతో ఏర్పాట్లు చేస్తున్నాం.

– ఆలయ ఈఓ శశిధర్

10 నిమిషాలకు ఒక బస్సు



పటాన్‌చెరు, బీరంగూడ కమాన్ నుంచి గుట్ట పైకి ప్రత్యేక బస్సులు ఉంటాయి. పది నిమిషాలకు ఒక బస్సు ఉంటుంది.మొదటి 3 రోజులు ప్రత్యేకంగా బస్సులు ఉంటాయి. అలాగే ఏడుపాయలకు 15 బస్సులు పటాన్‌చెరు నుండి బయలుదేరతాయి.

– హెచ్‌సీయూ డిపో మేనేజర్ మురళీధర్‌రెడ్డి

సీసీ కెమెరాల పర్యవేక్షణలో..



భక్తులు క్యూలైన్‌లో వెళ్లి స్వామి వారిని దర్శించుకునే విధంగా చూస్తాం. పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాల పర్యవేక్షణ నడుమ జాతర జరుగుతుంది. ఉత్సవాలకు వచ్చే వాహనాలు ఎక్కడ పడితే అక్కడ ఆపకుండా కేటాయించిన పార్కింగ్ స్థలంలో పార్కింగ్ చేయాలి. స్థానికులు సాధ్యమైనంత వరకు నడుచుకుంటూ రావాలి.

– పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి

బాధ్యతలు స్వీకరణ



హఫీజ్‌పేట్: మియాపూర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓగా ప్రశాంత్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పేట్ బషీరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహించారు. ఇప్పటి వరకు సీఐ బిల్లా కిరణ్‌కుమార్ రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓగా వెళ్లారు.

చందానగర్ డీఐగా రవికుమార్

చందానగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా రవికుమార్‌ను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి నియమించారు. ఇప్పటి వరకు డీఐగా ఉన్న వెంకటేశం చేవెళ్ల ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓగా వెళ్లారు.

ఎస్‌హెచ్‌ఓలుగా..



రాయదుర్గం ఎస్‌హెచ్‌ఓ వెంకన్న



గచ్చిబౌలి ఎస్‌హెచ్‌ఓ అంజనేయులు

గచ్చిబౌలి: రాయదుర్గం, గచ్చిబౌలి ఎస్‌హెచ్‌ఓలు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కేపీహెచ్‌బీ ఎస్‌హెచ్‌ఓ సీహెచ్.వెంకన్న బదిలీపై రాయదుర్గం ఎస్‌హెచ్‌ఓగా వచ్చారు. రాయదుర్గం ఎస్‌హెచ్‌ఓగా ఉన్న మహేష్ సైబరాబాద్ స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. అల్లాపూర్ ఎస్‌హెచ్‌ఓగా ఉన్న ఎస్.అంజనేయులు బదిలీపై గచ్చిబౌలికి వచ్చారు.గచ్చిబౌలి ఎస్‌హెచ్‌ఓ జేమ్స్‌బాబు ఏహెచ్‌టీయుకు బదిలీ అయ్యారు.

సన్మానం



రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ వెంకన్నను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

రాయదుర్గం: కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఇన్‌స్పెక్టర్ వెంకన్నను కాంగ్రెస్ నాయకులు బుధవారం రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు భరత్‌కుమార్ ఆధ్వర్యంలో సందీప్, కాశీ, రవి, వినోద్‌లు కలిసి ఆయనను శాలువాతో సత్కరించారు.

సునీతా మహేందర్‌రెడ్డిని కలిసిన నాయకులు

వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు బుధవారం నగరంలో ఆమె నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆమెను వారు శాలువాతో సత్కరించారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేలా కీలకపాత్ర పోషించాలని సూచించారు.

క్రీడలతో శారీరక దృఢత్వం



ఆల్విన్‌కాలనీ: విద్యార్థులు శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందితేనే ఉత్తమ విద్యార్థులుగా తయారవుతారని, ఇందుకోసం అందమైన క్రీడా మైదానాన్ని సిద్ధం చేశామని యస్‌యస్‌డి గ్రామర్ హైస్కూల్ డైరెక్టర్ సురభి రవీందర్‌రావు పేర్కొన్నారు. ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో కోర్టులను రూపొందించినట్లు తెలిపారు. డైరెక్టర్ చెన్నమనేని స్రవంతి, ప్రిన్సిపాల్ సురభి తేజస్విని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు కూల్చివేత



మాదాపూర్: రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. మాదాపూర్‌లోని ఖానామెట్ విలేజ్‌లో బుధవారం రెవెన్యూ అధికారులతో కలిసి జేసీబీ సహాయంతో ర్మాణాలను కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాలను కబ్జాచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కూల్చివేతలలో ఆర్ఐ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించాలి



ఐఐఎం నాగపూర్ డైరెక్టర్ ప్రొ.భీమరాయకు జ్ఞాపికను అందిస్తున్న వీసీ బీజేరావు

రాయదుర్గం: భారతదేశం ఆర్థికంగా నిలదొక్కుకుంటోందని ఐఐఎం నాగపూర్ డైరెక్టర్ ప్రొఫెసర్ భీమరాయమేత్రి అన్నారు. హెచ్‌సీయూలోని జాకీర్ హుస్సేన్ లెక్చర్ హాల్ కాంప్లెక్స్‌లో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో ' 5 ట్రిలియన్ ఎకానమీ కోసం భారతదేశం విజన్' అనే అంశంపై మంగళవారం రాత్రి ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భారతదేశంలో తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, వాటిలోని సవాళ్ళు, పరిష్కరించే మార్గాలను ఆయన వివరించారు. దేశంలో జనాభా ఏటేటా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి అంశంపై నిర్దిష్ట లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. హెచ్‌సీయూ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ బీజేరావు, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ డీన్ ప్రొఫెసర్ మేరీ జెస్సికా, సమన్వయకర్త ప్రొ.లోకానందరెడ్డి, హెచ్‌సీయూ, ఐఎస్‌బీ ఫ్యాకల్టీ, పీజీ, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): చెరువు శిఖం(ఎఫ్‌టీఎల్)పరిధిలో నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు పెడతామని తహశీల్దార్ సంగ్రామ్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం తెల్లాపూర్ పరిధిలోని మేళ్ల చెరువులో ఎఫ్‌టిఎల్ పరిధిలో ఓ వ్యక్తి మట్టి పోసి, ప్రహరీగోడ నిర్మించడంతో ఇరిగేషన్ అధికారులతో కలసి పోలీసు బందోబస్తు నడుమ వాటిని కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో మట్టి పోయడం, నిర్మాణాలు చేయవద్దని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చెరువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, కొల్లూర్ ఇన్‌స్పెక్టర్ కే.రవీందర్, ఇరిగేషన్ ఏఈ సంతోషిణి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



మియాపూర్: ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎంఏనగర్ కాలనీకి చెందిన పద్మ అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ. 1,50,000 లక్షను ఎల్‌ఓసీ పత్రాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉట్ల చంద్రారెడ్డి, కాశినాథ్,జోగిపేట బాల్‌రాజ్, శ్రీనివాస్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

నేడు మహిళా దినోత్సవం

రాయదుర్గం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయదుర్గం నాగార్జున ఉన్నత పాఠశాలలో గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ భరత్‌కుమార్ తెలిపారు. పాఠశాల ఆవరణలో సాయంత్రం 4 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో ప్రభుత్వ, జీహెచ్‌ఎంసీలో పనిచేసే మహిళలను సత్కరించి అవార్డులను పంపిణీ చేస్తామన్నారు.

ఒకరికి పాజిటివ్

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి.బుధవారం నలుగురికి కొవిడ్ ర్యాపిడ్ టెస్టులు నిర్వహించగా, ఒకరికి పాజిటివ్ వచ్చిందని టెస్టుల నిర్వాహకులు మనోహర్ తెలిపారు. అదేవిధంగా నలుగురికి ఆర్టీపీసీఆర్ టెస్టులు నిర్వహించామన్నారు.

మహిళల విషయంలో వెనుకబడ్డాం

డాక్టర్ చల్ల గీత



గచ్చిబౌలి: భూమండలం నుంచి చంద్ర మండలానికి వెళ్లే ఘనత సాధించినప్పటికీ మహిళను మహిళగా చూడటంలో వెనకబడే ఉన్నామని ప్రముఖ సైక్రియాటిస్ట్ డాక్టర్ చల్ల గీత పేర్కొన్నారు. బుధవారం కొండాపూర్‌లోని సంస్కృతి హైస్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళలపై అఘాయిత్యాలు జరిగినపుడు ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. స్కూల్ చైర్మన్ మంగళారపు లక్ష్మణ్‌రావు, డైరెక్టర్ భవాని భార్గవి, ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, సుబ్బలక్ష్మీ, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రెండిళ్లలో చోరీ

నిజాంపేట్: ఓ గేటెడ్ కమ్యూనిటీలో రెండిళ్ల తాళాలు పగులగొట్టి బంగారు, వెండి వస్తువులతో పాటు నగదును ఎత్తుకెళ్లిన సంఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బాచుపల్లిలోని సీతారాం విల్లాస్ గేటెడ్ కమ్యూనిటీలో మంగళవారం అర్ధరాత్రి దొంగలు పడ్డారు. రెండు విల్లాలు 21బి, 2బి ఇండ్ల తాళాలు పగులగొట్టిన దొంగలు విశ్వనాథం అనే వ్యక్తి ఇంటిలోని 30 గ్రాముల బంగారు, 1 కేజీ వెండి వస్తువులు, సుమారు 30 వేల వరకు నగదును ఎత్తుకెళ్లారు. అదే విధంగా శ్రీనివాస్‌రావు అనే వ్యక్తి ఇంట్లో వెండి వస్తువులతో పాటు 10 వేల నగదు ,లాకర్‌ను సైతం ఎత్తుకెళ్లారు. ఫిర్యాదు మేరకు బాచుపల్లి పోలీసులు సీసీ పుటేజీ ఆధారంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మోడీ హయాంలో మహిళా సాధికారత



మసీదుబండలో జీహెచ్‌ఎంసీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న కేంద్ర మంత్రి దర్శన జర్దోష్ విక్రమ్

గచ్చిబౌలి: ప్రధాని నరేంద్రమోడీ హయాంలో మహిళా సాధికారత కలిగిందని రైల్వే, జౌళి శాఖ సహాయ మంత్రి దర్శన జర్దోష్ విక్రమ్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి మసీదుబండలో బీజేపీ కార్యాలయంలో మహిళా స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థల శక్తివందన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంను బుధవారం నిర్వహించారు.దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్ ప్రసంగాన్ని కార్యక్రమంలో పాల్గొన్న వారికి వినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారని, కానీ అన్ని రంగాలలో మహిళలు రాణించేలా ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రధాని కొత్త పార్లమెంటు హౌజ్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టారన్నారు .మంత్రి వర్గంలో పదకొండు మంది మహిళా మంత్రులు ఉన్నారని గుర్తు చేశారు. కిసాన్ సమ్మాన్ నిధి కింద 21 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాలలో ఆరువేల చొప్పున జమ చేస్తున్నారన్నారు.

తెలంగాణకు టెక్స్‌టైల్స్ పార్కు మంజూరు

ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అభివృద్ధి పనులకు ప్రధాని సమ ప్రాధాన్యత ఇచ్చారని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఆ రాష్ట్ర ప్రభుత్వాలపై వివక్ష చూపలేదన్నారు. ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు ఉన్నప్పటికీ టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటుకు ప్రకటించిన ఏడు రాష్ట్రాలలో తెలంగాణ ఒకటన్నారు. అనంతరం చేవెళ్ళ మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ 2047 నాటికి భారత్‌ను నంబర్ వన్ దేశంగా తయారు చేయాలని ప్రధాని సంకల్పించారని తెలిపారు. మహిళల ప్రమేయం లేకుండా భారతదేశం పురోగమించదని ఆయన బలంగా విశ్వసిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి, ప్రధాన కార్యదర్శి సమతా, కార్యదర్శి సాహు శ్రీలత, అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విజేత
Fresh Healthy Living
SINCE 7th MARCH 1999
CELEBRATING 25 YEARS OF VIJETHA
విజయవంతమైన 25వ వార్షికోత్సవం
• 1999 లో స్థాపించబడిన విజేత సూపర్ మార్కెట్స్ నాణ్యతకు, విలువకు, సౌలభ్యానికి చిహ్నంగా ఉంటూ ఎన్నో గృహాలలో అంతర్భావంగా మారింది.
• మా అభివృద్ధికి కారణమైన మా కస్టమర్‌లకు వారు చూపించిన అపార నమ్మకానికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు
• రాబోయే విజయ ప్రయాణం లో మీరంతా భాగస్వామ్యులుగా ఉంటారని కోరుకుంటూ...
- మురకొండ జగన్మోహన్ రావు
మేనేజింగ్ డైరెక్టర్ -
విజేత సూపర్ మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్
CELEBRATING 25 YEARS OF VIJETHA
జూబిలీ జాక్ పాట్
లక్కీ డ్రా
23rd Feb - 31st Mar 2024
లక్కీ విజేతలు
మొదటి బహుమానం
1 లక్కీ విజేత
1 Tata Nexon
రెండవ బహుమానం
5 లక్కీ విజేతలు
Royal Enfield Classic 350
మూడవ బహుమానం
25 లక్కీ విజేతలు
25 Chetak Urbane EV Scooters
బోనస్ బహుమానం
111 లక్కీ విజేతలు
Panasonic Electric 1KG Rice Cookers
COCONUT BIG PER PC Vijetha Price ₹26
KIRAN MELON PER KG Vijetha Price ₹18
BANANA FRUIT PER KG Vijetha Price ₹35
KHARBUJ (MUSK MELON) PER KG Vijetha Price ₹39
SWEET POTATO PER KG Vijetha Price ₹29
ORIGINAL KIMIA DATES / ELEPHANT DATES 400G BOX MRP ₹ 310/320 Vijetha Offer BUY 1 GET 1 FREE
GRAPES GREEN SEEDLESS PUNET PER PUNET Vijetha Price ₹35
ORANGE NAGPUR PER KG Vijetha Price ₹49
GRAPES BLACK SEEDLESS PUNET PER PUNET Vijetha Price ₹54
ORANGE IMPORTED 4PC PACK PER PACK Vijetha Price ₹99
APPLE RED DELICIOUS 4PC PACK PER PACK Vijetha Price ₹139
APPLE ROYAL GALA 4PC PACK PER PACK Vijetha Price ₹149
OFFERS VALID FROM 7th TO 10th MARCH 2024 ONLY.
*T&C Apply.
SINCE 1999
విజేత సూపర్‌మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్ • విశాఖపట్నం • గుంటూరు • విజయవాడ • కాకినాడ • రాజమహేంద్రవరం
అడ్రస్: HO. 5-4/6, బాలాజి టవర్స్, చందానగర్, హైదరాబాద్ - 500 050